
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 19 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





## 'ఎడెక్స్' ఒప్పందం రద్దు చేయాలి : ఎస్‌ఎఫ్ఐ



ఎం శ్రీ హర్ష ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**నెల్లూరు** :ఉన్నత విద్యలో ఆన్‌లైన్ కోర్సులు అందించేందుకు ఎడెక్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మెండా.శ్రీహర్ష ఒక ప్రకటన విడుదల చేశారు. అంత ర్జాతీయ ప్రమాణాల ముసుగులో ప్రయివేటు సంస్థల జోక్యం, ఆన్‌లైన్ కోర్సుల విధానం తీసుకరావడం వల్ల ప్రభుత్వ విద్యా రంగానికి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. జగన్ అధి కారంలోకి వచ్చాక డిగ్రీలో చేరే విద్యార్తుల సంఖ్య లక్షకు పడిపో యింద న్నారు. నాలుగేళ్ల డిగ్రీ కోర్సు విధానం డ్రాపవట్లను పెంచు తుం దని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిగ్రీ కళాశాలలు స్థాపించి అధ్యాపకులను నియమించి విద్యా ప్రమాణాలు పెంచేం దుకు కషి చేయాలని సూచించారు. ఆన్లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సంస్థ ఒప్పందం మరింత ఆందోళన కలిగిస్తుందన్నారు.ఈ నేపథ్యంలో ఎడెక్స్ ఒప్పందాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ కోర్సుల విధానం ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# చికెన్ షాపుల మూత...చేపల కోసం వేట..!

**ఒకప్పుడు ప్రపంచాన్ని వణికించిన బర్డ్ ఫ్లూ ఇప్పుడు జిల్లాలో తీవ్ర ప్రభావం చూపుతోంది. కోవూరు, పొదలకూరు మండలాల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపించడంతో అధికారులు అప్రమత్తమైన విషయం తెలిసిందే. వ్యాధి వ్యాప్తి చెందకుండా ఆదివారం ఉదయం నుంచి చికెన్ షాపులను అధికారులు మూయించారు. జిల్లా వ్యాపితంగా ఎక్కడా షాపులు తెరుచుకోలేదు. నెల్లూరు నగరం చికెన్ అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి. చికెన్ మార్కెట్ లేకపోవడంతో చేపల కోసం జనం ఎగబడ్డారు. మాగుంట లేవుట్, ముత్తుకూరు, చేపల మార్కెట్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యింది. కేజీ రూ 160 చేప ధర పలికింది. ఆదివారం ఒక్క రోజు లక్ష కేజీల వరకు చికెన్ అమ్మకాలు జరుగుతాయి. ఆగిపోవడం వల్ల రూ 3.60 కోట్లు నష్టం జరిగినట్లు తెలుస్తోంది..**

**-నగరంలో పలుచోట్ల రద్దీ**
**-బర్డ్‌ఫ్లూతో చికెన్ వ్యాపారుల లబోదిబో..**
**-ఒక్క రోజు రూ 3.60 కోట్లు నష్టం**



మాగుంట లేవుట్ ప్రాంతంలో చేపల కోసం క్యూ కట్టిన జనం

**ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి**

బర్డ్‌ఫ్లూతో కోళ్ల మృత్యువాత పడుతున్నాయి. 15ఏళ్ల కిందట ప్రపంచాన్ని ఈ వ్యాధి వణికించింది. ఇప్పుడు మరో సారి జిల్లాలోకి కోవూరు, పొదలకూరు తదిత ప్రాంతాల్లో కోళ్లకు వింత జబ్బు చేసి, చనిపోతున్నాయి. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు వ్యాధికి కారణాలు తెలుసుకున్నారు. బర్డ్ ఫ్లూగా తేలడంతో ఇప్పుడు నష్టనివారణ చర్యలు చేపట్టారు. తొలుత రెండు రోజులు ఆయా మండలాల్లో వ్యాధి నివారణ చర్యలు తీసుకున్న అధికారులు చనిపోయిన కోళ్లను దగ్గరలోని పలు ప్రాంతాల్లో పూడ్చిపెడుతున్నారు. ఈ వ్యాధి విదేశీ పక్షుల వల్ల వస్తుందని తెలుస్తోంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో యూరఫ్, రష్యా, సైబీరియా ప్రాంతాల నుంచి నేలపట్టు తదితర ప్రాంతాలకు వలస పక్షులు వస్తాయి. వాటి అవి ఆకాశంలో ఉన్నప్పుడు వాటి మలం కిందకు వేయడం వల్ల అది దిన్న కోళ్లకు తిఈ వ్యాధి వస్తుందని పాత రికార్డులు చెబుతున్నాయి. తొలుత నాటు కోళ్లకు వ్యాధి చొకి, అటు తర్వాత బాయిలర్ కోళ్లకు ఈ వ్యాధి వస్తుందని చెబుతున్నారు. ఈ వ్యాధి కారణంగా మనుసులు చనిపోయారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పొదలకూరు, కోవూరు ప్రాంతాల్లో ఈ వ్యాధి బయట పడిన విషయం తెలిసిందే. ఇది వ్యాప్తి చెందకుండా ఆదివారం నుంచి మూడు రోజులపాటు జిల్లా వ్యాపితంగా చెకెన్ అమ్మకాలు నిలిపేశారు. 15 ఏళ్ల కిందట ప్రపంచ వ్యాపితంగా బర్డ్ ఫ్లూ నెల ఉండటంతో చికెన్ అమ్మకాలు నిలిపేశారు. కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. ఆ సమయంలో రామచంద్రారెడ్డి వైద్యశాల సూపరింటెండెంట్, ప్రజా వైద్యులు జెట్టి శేషారెడ్డి, ఎస్ఎస్ చికెన్ అధినేత ఆది నారాయణ ప్రజలను చైతన్య వంతం చేశారు. చికెన్ స్టాల్స్ పెట్టి వారితోపాటు, అందరూ తిన్నారు. ఎలాంటి ప్రమాదం లేదని, జిల్లా ప్రజలను చైతన్య వంతం చేశారు. ఇప్పుడు మళ్లీ బర్డ్‌ఫ్లూ రావడంతో చికెన్ వ్యాపారులు లబోదిబో అంటున్నారు.



చేపల కోసం ఎగపడుతున్న జనం

**ఒక్క రోజు రూ 3.60 కోట్లు నష్టం...!**

బర్డ్ ఫ్లూ కారణంగా అధికారులు చికెన్ అమ్మకాలు నిలిపేశారు. ఆదివారం నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా చికెన్ షాపులు మూత పడ్డాయి. ప్రతి రోజు జిల్లా వ్యాపితంగా లక్ష కేజీల వరకు చికెన్ అమ్మకాలు జరుగుతాయి. ఆదివారం ఒక్క రోజు మాత్రం సుమారు 1.50 లక్షల కేజీల అమ్మకాలు జరగుతాయి. ఒక్క రోజు రూ 3.60 కోట్లు నష్టం జరిగింది. చిత్తూరు, విజయవాడ, ఏలూరు ప్రాంతాల నుంచి ముందుగానే కోళ్ల వచ్చినా వ్యాపారాలు జరగలేదు. చిరు వ్యాపారులు భారీగా నష్టపోయినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంగా నెల్లూరు నగరంలో ఆదివారం చేపల కోసం జనం వేట మొదలు పెట్టారు. కేజీ రూ 160 వరకు అమ్మకాలు జరిగాయి. ఉదయం 10 గంటలకే అన్ని చోట్లు చేపల అమ్మకాలు పూర్తి చేశారు. జనం ఎగబడ్డారు. మాగుంట లేవుట్, ముత్తుకూరు గేట్, చేపల మార్కెట్, శెట్టి గుంటరోడ్డు అనేక ప్రాంతాల్లో జనం రాకతో ట్రాఫిక్ జామ్ అయింది. బర్డ్ ఫ్లూ విషయంలో అధికారులు ఏం చేయాలనే విష యంపై చర్చించాలని, వ్యాపారుల నష్టపోకుండా చూడాలని వ్యాపారులు కోరుతున్నారు.

# ఉత్సాహం..ఉత్తేజం..!

## ముగిసిన 'సింహపురి' బాలోత్సవాలు -ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



**ప్రజాశక్తి నెల్లూరు** :నగరంలోని శ్రీ కస్తూరిదేవి బాలికల హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన 'సింహపురి బాలోత్సవాలు' ఉత్సాహభరితంగా సాగాయి. 17,18 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ బాలోత్సవాలు విద్యార్థుల్లో ఉత్సాహం నింపడం తోపాటు వారిలో ఉత్తేజాన్ని కలిగించాయి. ఆహూతులను ఆలోచిం పజేశాయి. చివరి రోజైన ఆదివారం ముగింపు సందర్భంగా చేపట్టిన విద్యార్థుల జానపద నత్య ప్రదర్శనలు, పాటల పోటీలు, ఏకపాత్రా భినయాలు ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను చాటుకునేం దుకు పోటీపడ్డారు. నిత్యం చదువుల్లో మునిగితేలే విద్యార్థులకు రెండు రోజులపాటు ఈ బాలోత్సవాలు వారిలో ఉత్తేజాన్ని నింపాయి. బాలోత్సవ ముగింపు సందర్భంగా సభ నిర్వహించాచరు. యుటిఎఫ్ నాయకులు ఎం వి చలపతి అధ్యక్షత వహించారు. సభలో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నగరంలో రెండు రోజులపాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ బాలోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సజనాత్మకతను వెలియతీయడానికి దోహదం చేసా_యన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విశిష్ట అతిథులుగా హాజరైన సంఘమిత్ర స్కూల్స్ కరస్పాండెంట్ కె.వి రవీందర్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్. నవకోటేశ్వరరావు, యు టి ఎఫ్ జిల్లా నాయకులు జీవి చలపతి శర్మ , పలువురు ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు సందేశమిచ్చారు. అనంతరం బాలోత్స వాల రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల, ప్రశంసా పత్రాలు అందజేశారు.

**ఆకట్టుకున్న నృత్యప్రదర్శన**

**నెల్లూరు అర్బన్** :నగరంలోని దర్గామిట్ట లోని శ్రీకస్తూరి బాలికల ఉన్నత పాఠశాలలో సింహపురి బాలోత్సవం ఘనంగా జరిగింది. దగదర్తి మండలం నారాయణపురం ( దక్షిణమిట్ట) మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాష్ట్ర గీతం "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీతానికి నత్య ప్రదర్శన చేసి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఉన్నారు.



చిన్నారుల నృత్య ప్రదర్శన

### ప్రజా ఉద్యమాల నిర్వహణకు
## సిపిఎం విరాళాలు సేకరణ

**ప్రజాశక్తి -నెల్లూరు** :ప్రజా ఉద్యమాల నిర్వహణకు సిపిఎం విరాళాల సేకరణ చేస్తోంది. ఈ మేరకు ఆదివారం నెల్లూరు పట్టణంలోని బాలా జీనగర్, తదితర ప్రాంతాల్లో ఆ పార్టీ కార్యకర్తలు మాస్ క్యాంపెయిన్ చేపట్టి ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరాళాల సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యకర్తలు



వేమరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న రైతులు

## 'వేమిరెడ్డి'కి కృతజ్ఞతలు

**ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొమ్మరపూడి గ్రామానికి చెందిన పలువురు పేద రైతులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. జగనన్న కాలనీకి సంబం ధించి భూసేకరణ పరిహారం బకాయిలపై పలువురు రైతులు గతంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కొందరు రైతులకు పరిహారం వచ్చిందని, మరో 62 మంది రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పేద రైతులకు పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లిన ఆయన.. 62 మంది రైతుల భూములకు సంబంధించి రూ.7.70 కోట్లు వారి వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పేద రైతులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**ప్రజాశక్తి - నెల్లూరు సిటీ :** గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పే స్కేల్ ప్రభుత్వం ఇవ్వకుండా నిరాకరిస్తుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తెలిపిన పట్టించుకోవడంలేదని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినారి ప్రభాకర్ పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠ శాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఆదివారం దర్గామిట్ట బాలికల పాఠశాలలో ని ఆదివారం పరీక్ష సామాగ్రి అందించారు. అనంతరం రాష్ట్ర ఛైర్మన్ ఏకశిర వెంకటేశ్వర్లు మాట్లాడారు. క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. జిల్లా అధ్యక్షులు ఖిల్లా వెంకటేశ్వర్లు, కార్యదర్శులు నాయక్, గోవిందు నాయక్, రవీంద్ర ఉన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**ఉలవపాడు :** రాజుపాలెం మామిడి తోటలో పేకాట శిబిరంపై ఉలవపాడు పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 16400/ నగదు ఏడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ బాజిరెడ్డి తెలిపారు. రాజుపాలెంలో మామిడి తోటలో పేకాటాడుతున్న సమాచారం మేరకు ఉలవపాడు పోలీస్ సిబ్బంది దాడి చేసి పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.

# ఉద్యోగులపై అణిచివేత ధోరణి సరికాదు



మాట్లాడుతున్న నాయకులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా పలు సందర్భాల్లో ఉద్యోగులకు ఇచ్చిన పలు హామీలపై ముఖ్యమంత్రి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మందా బాబ్జి కోరారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయాలని కోరుతున్న సిపిఎస్ ఉద్యోగులు " చలో విజయవాడ " కార్యక్రమాన్ని అణచివేత ధోరణి ఆలంబించడం సరికాదన్నారు. ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు తమ న్యాయమైన కోరికల గురించి నిరసనలు తెలిపితే గతంలో ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగులపై కేసులు నమోదు చేసిన చరిత్ర లేదని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ సంఘాలను బలహీనపరచడం, ఉద్యోగులపై కక్షపూరిత వైఖరి, అణచివేత ధోరణి లాంటి అంశాలు ప్రభుత్వంపై ఉద్యోగులు అసంతప్తికి ఒక ప్రధాన కారణమని తెలిపారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన సిపిఎస్ రద్దు అంశంలో ఏపీ జాయింట్ కౌన్సిల్ సభ్యత్వం గల ఉద్యోగ సంఘాలు ఏకత్రాటిపై రావాలని కోరారు. ప్రధాన సంఘాలు సంక్లిష్టమైన సమయంలో తమ స్వార్ద ప్రయోజనాలు పభుత్వం మెప్పుకోసం సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తే ఉద్యోగుల ఉద్యమాల చరిత్రలో సంఘ నాయకులు చరిత్ర హీనులిగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం గురించి నిర్వహించే ఉద్యోగ సంఘాల సమావేశాలు కేవలం చాయ్ బిస్కెట్లు మంత్రులు, అధికారులతో సంఘ నేతల ఫోటోలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులపై అణచివేత ధోరణి విడనాడి వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని, తక్షణమే సిపిఎస్ రద్దు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మందా బాబ్జి డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సకాలంలో అందవలసిన బకాయిలు ఐఆర్,పిఆర్సి మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మందా బాబ్జి, ఉపాధ్యక్షులుకొమ్మల కష్ణయ్య రాపూరు రమణయ్య, సంయుక్త కార్యదర్శి కూల్లూరి ప్రభాకర్, కార్యదర్శి పాలకీర్తి శ్రీనివాసులు, అరవ శౌరి పాల్గొన్నారు

## ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

**ప్రజాశక్తి -కందుకూరు**

చెన్నయ్‌లోని శ్రీ పెరంబదూర్ పారిశ్రామిక కేంద్రంలోని ఎస్.ఎల్ లు మార్క్స్ ఆటోమొబైల్ తయారీ కంపెనీలో ఉద్యోగాలకు మూడు బ్రాంచీలకు చెందిన ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు 50 మంది ఎంపికైనట్లు టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్‌కె విజయ్ శ్రీనివాస్ ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పలు దేశాల్లో విస్తరించిన హుండాయ్ కంపెనీ ఇండియాలో ఒక బ్రాంచి ఉంది. దీనిలో కారు తయారీకి అన్ని రకాల విడి భాగాలను సరఫరాను ఎస్.ఎల్ లు మార్క్స్ చేస్తుంది. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రాంచీల నుండి 62 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 50 మందిని ఎంపిక చేసుకున్నట్లు మెయిల్ ద్వారా సమాచారం అందినట్లు విజయ్ వెల్లడించారు. మొదటి ఆరు నెలల కాలంలో 2.5 లక్షల వేతనంతో పాటు వసతి,భోజనం కంపెనీ అందజేస్తుందన్నారు. ఏడో నెల నుంచి వేతనం ప్యాకేజీ నాలుగు లక్షలకు పెరుగుతుందని కంపెనీ అధికారులు సమాచారం ఇచ్చారని ఆయన చెప్పారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సంక్షోభం నెలకొని ఉన్న క్లిష్ట తరుణంలో ఒకే ప్రముఖ కంపెనీకి 50 మంది ఎంపికయ్యాలా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్, ప్లేస్ మేంట్ విభాగం లెక్చరర్లు కషిని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు.

## 'టిఆర్ఆర్'లో స్టడీ సెంటర్లు

**ప్రజాశక్తి -కందుకూరు**

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో రీసెర్చ్ సెంటర్లను కేటాయించినట్లు కళాశాల ప్రిన్సిపల్, డా.యం. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఫిజిక్స్, లైఫ్ సైన్సెస్, ఇంగ్లీష్, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్లలో రీసెర్చ్ సెంటర్ల ఏర్పాటుచేసి, అందులో పనిచేస్తున్న డాక్టరేట్ అధ్యాపకులను రీసెర్చ్ గైడ్ లుగా గుర్తించారు. ఇటీవలే ఇతర యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్ల బందం కళాశాలను సందర్శించి డిపార్ట్‌మెంట్లలోని మౌలిక వసతులను పరిశీలించింది. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వారికి నివేదిక అందజేసింది.టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనివర్శిటీ పరిధిలోనే అత్యధిక సంఖ్యలో 16 మంది డాక్టరేట్ అధ్యాపకులు ఉన్నారు. రీసెర్చ్ సెంటర్ల ఏర్పాటుతో పరిశోధనలు ఊపందుకోనున్నాయి.




మాట్లాడుతున్న నాయకులు

# మంచం పట్టిన 'నూతక్క వారి కండ్రిక'



**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

చేజర్ల మండలం, నూతక్కి వారి కండ్రిగలో ప్రజలు జ్వరాలతో వణికి పోతున్నారు. గత 15 రోజులుగా గ్రామంలో జ్వరాలు విజంభిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. జ్వరాలకు తోడు ఒళ్లు నొప్పులు ఉండటంతో అల్లాడిపోతున్నామని చెబుతున్నారు. మందులు వాడినా తగ్గడం లేదంటున్నారు. ఒకే కుటుంబం లోని వ్యక్తులకు రెండు, మూడుసార్లు జ్వరం వచ్చిందని, జాయింట్లు ఊడిపోయినట్లు పెయిన్ వస్తుందని చెబుతున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా దద్దులు వచ్చి దురద సమస్యలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. దీంతో రోజు రోజుకు విజంభిస్తున్న జ్వరాలపై ఆందోళన చెందుతు న్నారు. ఇంత జరుగుతున్నా వైద్యాధికారులు గ్రామాన్ని సందర్శించలేదని చెబుతున్నారు. కాళ్లు, మొఖం వాపు, లక్షణాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని చెబుతున్నారు. దాదాపు 50 మందికి పరిస్థితి ఇలాగే ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరచాలని, అధికారుల స్పందించి గ్రామ ంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలందించాలని కోరుతున్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటం

**ప్రజాశక్తి -కందుకూరు**

ఎఐటియుసి ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు కార్మిక, కర్షకులను గొడుగులా కాపాడుతూ ఎఐటియూసి ముందుకు సాగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు పేర్కొన్నారు.ఉలవపాడు మండలం, కరేడులో ఎఐటియుసి అనుబంధ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం మిరియం శ్రీనివాసుల అధ్యక్షతన జరిగింది.కందుకూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఎఐటియూసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా నాయకులు గద్దల బాలకోటయ్య పాల్గొని మాట్లాడారు. బూసి సురేష్ బాబు మాట్లాడుతూ 1920 వ సంవత్సరంలో కార్మికుల హక్కుల సాధనకు ఎఐటియుసి ఆవిర్భవించిందన్నారు. ఇంకా మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ్రమాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు కరేటి రమణయ్య, మల్లారపు శ్రీనివాసులు, గడిపూడి సురేష్, కామెంట్ల సుబ్బారావు, మక్కే మురళి పాల్గొన్నారు.

## 'విభిన్న శ్వాసలు' పుస్తకావిష్కరణ

**ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :**స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆదివారం కీర్తిశేషులు జమున జాతీ యస్థాయి నాణేల పురస్కారం, డాక్టర్ జయప్రద నవల పురస్కార సభ నిర్వహించారు. డాక్టర్ పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి రచించిన 'విభిన్న శ్వాసలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. నాణేల పురస్కారం నాణీల తీరాన నాణేల సంపుటి రచయిత్రి ఎన్ లహరి (హైదరాబాద్), డాక్టర్ జయప్రద నవల అవార్డు ఒలికిల బీడు రచయిత రాసానీలు అందుకున్నారు. పెన్నా రచయితల సంఘ అధ్యక్షులు ఆవారు శ్రీధర్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మోపూరు పెంచల నరసింహం, తోట సులోచన, అనుమల జయప్రకాష్ పాల్గొన్నారు.

# పలువురు టిడిపిలో చేరిక



**ప్రజాశక్తి -నెల్లూరు సిటీ :** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్క చెరువుపాడు, అంబాపురం గ్రామానికి చెందిన యదనపర్తి శ్రీనివాసులు రెడ్డి, దాసరి శ్రీనివాసులు, శనగల శ్రావణ్, జమళ్ల రఘురామయ్య యాదవ్, చిటిబోయిన మస్తానయ్య యాదవ్, నాసిన రమేష్ వారి మిత్రులు 12వ డివిజన్లోని అన్సర్ భాష మిత్రులు, కలివేలపాలెం కు చెందిన గుండుబోయిన వెంకయ్య, రాజేష్ మిత్రులు ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంఎల్ఎ శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నేపల్లి రఘు, టిడిపి నాయకులు బత్తల కృష్ణ, పల్నాటి మస్తాన్ నాయుడు, పల్నాటి ఉమేష్ నాయుడు, కూకటి హరి బాబు యాదవ్, యానాదయ్య, ఖాదర్ బాషా, ఓబుల్ రాజు, జమీర్, మునాఫ్, కరిముల్లా, జున్ను, కరిముల్లా, మహేశ్వరన్, రాందాసు రెడ్డి, జాకీర్, హరి, కుమారి, కరీమా, నాగమణి, దొరసానమ్మ, త్యాగి, విజయ్, వాసు, రెహ్మత్, సతీష్ ఉన్నారు.

**టిడిపిలో చేరికలు**

మాధవయ్య ఫర్నీచర్ అధినేత పసుపులేటి విజయకుమార్ కుమార్తె విజయలక్ష్మి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగూరు నారాయణ సమక్షంలో ఆదివారం ఆమె కండువా కప్పుకున్నారు. నారాయణ మాట్లాడుతూ... పసుపులేటి విజయకుమార్‌తో నాకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడిన నేత అని తెలిపారు. మంచి ఫర్నీచర్ అంటే అందరికి గుర్తొచ్చేది మాధవయ్య ఫర్నీచర్ ఒకటేనన్నారు. నాన్నని స్ఫూర్తిగా తీసుకొని.. .ప్రజలకు సేవ చేయాలని ఆయన కుమార్తె పార్టీలో చేరడం సంతోషకరమన్నారు.



నారాయణ సమక్షంలో టిడిపిలో చేరుతున్న విజయలక్ష్మి

**కందుకూరు** : మండలంలని పలుకూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం పెద్దఎత్తున తరలివచ్చి టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఇంటూరి నాగేశ్వరరావు గారు వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని, కష్టనష్టాల్లో మీకు తోడుగా ఉంటానని నాగేశ్వరరావు వారికి హామీ ఇచ్చారు.



## ఐక్యతతో వైసిపిని గెలిపించుకుందాం..

**ప్రజాశక్తి-ఉదయగిరి**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంగా కలిసి పనిచేసే రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించుకోవాలని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం దుర్గంపల్లిలో గ్రామ సర్పంచ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా గెలుపొంది దేశ అత్యంత పదవుల్లో ఒకటైన ఉపరాష్ట్రపతి పీఠాన్ని అధిరోహించిన నియోజకవర్గానికి ఏమీ చేయని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడును విమర్శించారు. ఈ నియోజకవర్గ నుంచి ఎంతోమంది ఎంఎల్ఎలుగా గెలుపొందిన వారి స్వయ ప్రయోజనాల కోసమే పాకులాడారే తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని గుర్తుచేసి మేకపాటి కుటుంబం అంటే ఉదయగిరి నియోజకవర్గం అని ఉదయగిరి నియోజకవర్గం అంటే మేకపాటి కుటుంబమని అభివర్ణించారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు విద్య, వైద్యం సాగునీరుపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసింది తమ అన్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డిని అన్నారు. సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత మేకపాటి కుటుంబానికి చెందుతుందని ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, నరసింహారెడ్డి, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, వైసిపి నాయకులు అశోక్, ఎపిఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్, పెంచలయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ఉండేలా ఏర్పాట్లు ఉండాలని ఆర్‌డిఒ మధులత పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పురపాలక సమావేశం మందిరంలో సెక్టోరల్ అధికారులు, సెక్టోరల్ పోలీసు అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు మొదట పరిశీలించాలన్నారు. వసతులు కొరత ఉంటే వివరాలు ఇవ్వాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ప్రతికూలతలు ఉంటే ముందే గుర్తించాలన్నారు. డిజిటల్ తెరపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి కోటారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ పోలీస్ అధికారులు ఉమ్మడిగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలన్నారు. సమన్వయంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 90శాతం రిజిస్ట్రేషన్‌లు పూర్తి



**ప్రజాశక్తి-ఉదయగిరి**

జగనన్న లేఅవుట్‌లోని ఇళ్ల ఉచిత రిజిస్ట్రేషన్‌లు 959 ఉండగా 90శాతం పూర్తి చేసినట్లు ఎంపిడిఒ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత రిజిస్ట్రేషన్ తమ సిబ్బంది 12 సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు ఉచిత రిజిస్ట్రేషన్ 90శాతం పూర్తి చేశారన్నారు. త్వరలోనే మిగతా లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కల్పించిన ఈ అవకాశాన్ని మండల లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మిగతా లబ్ధిదారులందరూ తమ తమ సచివాలయ పరిధిలో సిబ్బందిని కలిసి త్వరగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రిజిస్ట్రేషన్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## 'నూర్ బాషా'ల వనభోజనం

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణంలోని నూరుబాషా కులస్తుల వన భోజన కార్యక్రమం కావలి నూరుబాషా (దూదేకుల) ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెంకుల ఫ్యాక్టరీ వద్ద రామిరెడ్డి తోటలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో 23లక్షల మంది నూరుబాషాల జనాభా ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు నూరుబాషాలకు చట్ట సభలలో ఏ పార్టీ కూడా అవకాశం ఇవ్వడం లేదన్నారు. రాబోవు ఎన్నికలలో నూరుబాషాలకు 2 ఎంపి, 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీల వారిని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే నూరుబాషాలు ఎదుర్కొంటున్న సమస్య స్కూల్‌లో టి.సి.ఇచ్చే సమయంలో కొద్దిమంది ప్రధానోపాధ్యాయులు ఇండియన్ – హిందూ – దూదేకుల అని రాస్తున్నారని తెలిపారు. దానివల్ల నూరుబాషాలకు మైనారిటీ బెనెఫిట్స్ పొందలేక పోతున్నాయన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లామని, తమకు ఇండియన్ ముస్లిం దూదేకుల అని జి.ఒ. ఇవ్వాలని కోరామన్నారు. నూరుబాషా వన భోజన కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించిన కావలి కమిటీ వారికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు షేక్ సలీం, గౌరవ అధ్యక్షులు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి మీరాసాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హుస్సేన్ సాహెబ్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మస్తాన్ సాహెబ్, నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలీ, యూత్ నాయకులు షరీఫ్, మహిళా అధ్యక్షురాలు షాహినా, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దిల్షాద్, గూడూరు మండల అధ్యక్షులు చాంద్‌బాషా, కావలి మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్.చెన్నయ్య, కావలి అధ్యక్షులు ఖలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్ బాషా, మీడియా ఇన్చార్జ్ షానవాజ్, రఫీ, మస్తాన్, కాలే మస్తాన్, బాదుల్లా, మస్తాన్ వలీ, ఆషాబీ, గౌస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు 'విజయ సంకల్ప యాత్ర'

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

మండలంలోని తోటల చెరువుపల్లిలో వైసిపి విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్న ట్లు ఆ పార్టీ నాయకులు ముల్లంగి శ్రీనివాసులు తెలిపారు. ఈ విజయ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథులుగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వైసిపి అభిమా నులు, నాయకులు, అందరూ పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రం లో టిడిపి అధికారంలోకి రావాలని చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ కదిరి నియోజకవర్గానికి చెందిన సతీష్ అనే టిడిపి అభిమాని సైకిల్ యాత్ర చేపట్టారు. కదిరి నుండి నెల్లూరు వరకు చేపట్టిన సైకిల్ యాత్ర సంగంకి చేరింది. నెల్లూరులో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలిసి మాట్లాడటానికి వెళ్తున్నట్లు తెలిపారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి

**ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఖాదర్ వలీ**

ఇంటర్వ్యూ



**ప్రజాశక్తి-నెల్లూరు**

**గతంలో లెప్రసీ (కుష్టు) వ్యాధి అంటే ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనౌతుండేవారు. ఈ వ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను ఆసుపత్రులల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతేడాది లాగా ఈ ఏడాది జనవరి 30వ తేదీన గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సూచనల మేరకు 'స్పర్శ' కార్యక్రమం 15 రోజుల పాటు నిర్వహిస్తుంది. ఈ నేపధ్యంలో జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటుందో ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఖాదర్‌వలీ మాటల్లో ...**

**ప్రశ్న. స్పర్శ కార్యక్రమం నిర్వహణ ముఖ్య ఉద్దేశం ఏమిటీ.. ఈ కార్యక్రమంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు..?**

**జవాబు.** ప్రతీ సంవత్సరం మహాత్మ గాంధీ వర్ధంతి రోజును పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవ కార్యక్రమాలు (స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాలు) నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఆలోచన కుష్టు వ్యాధిని పూర్తిస్థాయిలో నివారించి భవిష్యత్తు తరాలకు లెప్రసీ రహిత సమాజాన్ని అందజేయాలన్నదే ముఖ్య ఉద్దేశం. పట్టణ ప్రాంతాల్లో ఉన్న అర్బన్‌హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి లెప్రసీ వ్యాధిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం, అనుమానితులు ఎవరైనా ఉంటే గుర్తించి పరీక్షలు చేసి వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడుకోవాల్సిన మందులు అందజేస్తున్నాం.

**ప్రశ్న. లెప్రసీ వ్యాధి లక్షణాలు ఏమిటీ.. ఎలా వ్యాపిస్తుంది.. చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయా..?**

**జవాబు.** శరీరంపై పోలిపోయిన, రాగి రంగులో మచ్చలు ఏర్పడినా.. ఆ మచ్చలపై స్పర్శ లేక నొప్పి లేకపోయినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలో ముఖ్యంగా పాదాలు, చేతులు, వేళ్లతిమ్మెరలు పెడుతునా, చర్మం దళసరిగా మారిపోతున్నా.. ముఖ్యంగా ముఖం నూనె రాసినట్లు నిగనిగలాడుతూ కనిపిస్తే కుష్టు వ్యాధి లక్షణాలుగా భావించి వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి. లెప్రసీ వ్యాధి వల్ల శరీరం అంతా పుండ్లతో నిండిపోతుంది. ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి. మ్యూకస్ పొరను ప్రభావితం చేస్తుంది. క్షయ కారకమైన మైక్రోబ్యాక్టీరియాకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పేరు మైక్రో బ్యాక్టీరియం లెప్రేగా పిలుస్తారు. ముఖ్యంగా ఛాతీ, పొట్టపైన పొక్కులు లేవడం కనిపిస్తుంది. కుష్టు వ్యాధి ఇతర అంటువ్యాధుల వలే ఒక సూక్ష్మక్రిమీ వల్ల వస్తుంది. 1873 సంవత్సరం హాన్‌సన్ అను నార్వే శాస్త్రవేత్త ఈ వ్యాధికి కారణమైన జీవిని సూక్ష్మదర్శనిలో గుర్తించాడు. ఈ వ్యాధి వ్యాధిగ్రస్తుని నుండి గాలి ద్వారా, సన్నిహిత సంబంధాల ద్వారా ఇతరులకు సులువుగా వ్యాప్తి చెందుతుంది.

**ప్రశ్న. ఈ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ, ఎన్ని రోజుల్లో లెప్రసీ వ్యాధి నయం అవుతుంది..?**

**జవాబు.** ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించినా.. అనుమానం వచ్చినా వెంటనే సమీపంలోని కుష్టు వ్యాధి నిర్మూలనా కేంద్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి 6 నెలల నుంచి 12 నెలల వరకు మందులు మింగాల్సి ఉంటుంది. ఈ వ్యాధికి గురైన వారు సమాచారాన్ని దాచడం వల్ల పక్కవారికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లో వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేసుకోవాలి. ఈ వ్యాధి నివారణకు బహుళ ఔషధ (మల్టీ డ్రగ్) చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఈ చికిత్స ఎంతో నమ్మకమైనది. ఈ వ్యాధి ఏదశలో ఉన్నప్పటికీ ఈ మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అంగవైకల్యాన్ని జయించవచ్చు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తికి ఒకటి నుంచి ఐదు మచ్చలు ఉంటే వారిని పాసీ బ్యాసిల్లరీ (పీబీ)గా గుర్తిస్తారు. వారికి ఆరు నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 9నెలల్లో కోర్సును పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు మచ్చలు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే వారిని మల్టీ బ్యాసిల్లరీ(ఎంబి)గా గుర్తిస్తారు. వారికి 12నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 15 నెలల్లో కోర్సును పూర్తి చేయాలి.బహుళ ఔషధ చికిత్సతో కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. దాదాపు రూ.15వేలు నుంచి రూ.20వేలు వరకు ఖర్చయ్యే మందులను పూర్తిగా ఉచితంగా వ్యాధి గ్రస్తులకు అందిస్తారు. 6నెలలు నుంచి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుంది.

## ఎస్‌సిలపై అసత్య ప్రచారాలు ఆపాలి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

మండలంలోని మురగళ్ల గ్రామంలో దళితులపై పెత్తందారులు చేస్తున్న అసత్య ఆరోపణలను ఆపాలని కౌలురైతుసంఘం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మురుగళ్ల గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం ఎస్‌సి మత్స్యకార సంఘం ఏర్పడిందని తెలిపారు. ఎస్‌సిలమైన తాము సొసైటీ చట్టంప్రకారం నడుపుకుంటున్నామన్నారు. రైతులకు తమవల్ల ఎటువంటి ఇబ్బందులు కానీ పైరు నష్టం కానీ కలిగించడం లేదన్నారు. చెరువులో చేపల పెంపకం చేస్తున్నామని, దానిని ఓర్వలేక అక్కడ ఉన్న అగ్ర కులస్తులు సొసైటీని అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేశారని తెలిపారు. అదే క్రమంలో తూములకు అమర్చిన వలలను కోసి ఎస్‌సిలకు నష్టం కలిగించారన్నారు. ఈ విషయంపై ఆత్మకూరు పోలీసులు వలలు కోసిన వారిపై కేసు నమోదు చేశారన్నారు. ఇటీవల రైతులలో కొంతమంది నిర్వాహకానికి డబ్బులు ఇవ్వనందున సర్పంచ్ పొలాలకు నీటిని ఆపారని తెలిపారు. దానిని ఓ పెత్తందారు వాస్తవాలను పక్కనపెట్టి, ఎస్‌సిలపై కుట్రతో చేపల కోసం నీటిని ఆపారని అసత్య ప్రచారాలను పత్రికలకు ఇచ్చారని జిల్లా కౌలు రైతుసంఘం నాయకులు ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, జి.పెంచలయ్య, టి.రాము ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మద్యం దుకాణాలపై దాడులు

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండల కేంద్రంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 53మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఉదయగిరి సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజగోపాల్ రెడ్డికి ఘనస్వాగతం

**ప్రజాశక్తి-ఉదయగిరి**

పలు వీధిలోని మహిళలు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఘన మంగళహారతులతులు, పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని మంగలికట్ట శ్రీనగర్ కాలనీ యూనియన్ రోడ్డు పలువీధుల్లో వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి గడపగడప పర్యటించారు. అనంతరం కాలనీలో గడపగడపకు తిరుగుతూ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ పరిష్కారానికి చొరవ చూపుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎపిఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, వెల్డింగ్ బాబు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.




## బ్రూనోకు నివాళులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

సత్యం ఎప్పటికీ శాశ్వతమైనదని, విశ్వం గురించిన సత్యాన్ని త్వరలో ప్రజలు తెలుసుకుంటారని జెవివి నాయకులు తెలియజేశారు. సత్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఖగోళశాస్త్రవేత్త, సూర్యకేంద్ర సిద్ధాంత ప్రచారకర్త గియార్డినో ఫిలిపో బ్రూనో వర్ధంతిని (ఫిబ్రవరి 17) సత్యాన్వేషణ దినంగా పాటించాలని, మూఢనమ్మకాల వదించు కోవాలని, విద్యార్థులకు నెల్లూరులో జెండావీధి శ్రీమేథా హైస్కూల్, రంగనాయకులపేట పి.ఎం.ఆర్ హైస్కూల్, శెట్టిగుంట రోడ్డు వై.వి.ఎం హైస్కూల్‌లో విద్యార్థులకు జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ కాలేషా భాషా, నగర కార్యదర్శి డాక్టర్ శ్రీనునాయక్, లోహిత్, శశి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే యువతకు ఉపాధి

**ప్రజాశక్తి-కావలి రూరల్**

యువతకు ఉపాధి లభించాలన్నా.. గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్నా.. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా.. చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. భారీఎత్తున పాల్గొన్న మత్స్యకారులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు ముందుగా స్థానిక ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమ సమస్యలను క్రిష్ణారెడ్డికి తెలుపుకున్నారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు వలలు, బోట్లు, ఇతర పథకాలు లభించాయని ప్రస్తుతం ఎలాంటి పథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. కావలి నుండి తుమ్మలపెంటకు రోడ్డు వేయలేని దుస్థితిలో ఎంఎల్ఎ ఉన్నారన్నారు. టిడిపికి కంచుకోట అయిన తుమ్మలపెంట గ్రామంపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. అందరితో పాటు బటన్ నొక్కే కార్యక్రమాలు తప్ప, ఎంఎల్ఎ గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. అందరం కలసికట్టుగా ఎంఎల్ఎను సాగానంపుతామని, అభివృద్ధి చేయగల కావ్యక్రిష్ణారెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అనంతరం కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఎగా గెలిచిన వెంటనే మత్స్యకారుల కష్టాలన్నీ తొలగిస్తానని, సొంత నిధులు వెచ్చించి అయినా సరే తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చెపడుతామన్నారు. కావలిలో ఉన్న అరాచకాలను అరికట్టటానికి చంద్రబాబు కావలి నియోజకవర్గానికి నన్ను అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని, మీ అందరి ఆశీర్వాదం కావాలని, తప్పక ఎంఎల్ఎగా గెలిపించాలని కోరారు. చెరువుల్లో తరలించే మట్టిపై ఉన్న శ్రద్ధ, చెరువులకు నీటిని తీసుకురావడంలో ఎంఎల్ఎ చూపటం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలతో మత్స్యకార యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వాటిని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రారంభిస్తారని, మన బిడ్డల భవిష్యత్‌కు ఎలాంటి ఢోకా ఉండదని వారికి భరోసా కల్పించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తానని, ఎయిర్ పోర్ట్ నిర్మాణం కూడా చంద్రబాబు ప్రభుత్వంలో ప్రారంభం అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, కావలి ఎంఎల్ఎగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, గ్రామ కాపులు, మత్స్యకారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కావ్యక్రిష్ణారెడ్డి



మాట్లాడుతున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు పట్టణంలోని ప్రయివేటు పాఠశాలల విద్యార్థులలో పోటీతత్వం పెంచి, విలువలతో కూడిన విద్యను పెంపొందించే ఉద్దేశంతో కంచి పరమేశ్వర రెడ్డి మరో మహత్తర కార్యక్రమం ప్రయివేటు పాఠశాలల ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలు 10వ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి రూ.20వేలు ద్వితీయ రూ.15వేలు, తృతీయ రూ.10వేలు నగదు బహుమతి ప్రకటించారు. కాబట్టి ప్రభుత్వ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సాంబశివ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, శేషారెడ్డి, వేంకటరెడ్డి, మోటివేటర్ నారాయణ రావు, గోవింద రెడ్డి, యానాది రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్స్ రామ్మోహన్ రెడ్డి, మేథా సుబ్బయ్య, కోటేశ్వర రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, భాస్కర రెడ్డి, సురేష్, శ్రీనివాస్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ సాంబశివ చారిటబుల్ ట్రస్టు తరపున అభినందనలు తెలియజేశారు.

## జనసేన కార్యాలయం ప్రారంభం

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణంలో తుమ్మలపెంట రోడ్డులో పెట్రోల్ బంక్ సమీపాన, ఆ పార్టీ సొంత పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకుని, ఆదివారం హంగు ఆర్భాటాలతో ఘనంగా ప్రారంభోత్సవం జరుపుకున్నారు. జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకే పట్టణంలోని జెండాచెట్టు సెంటర్ నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ మీదుగా తుమ్మల పెంట రోడ్డులోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా జనసైనికులు ఈ ర్యాలీలో కదం తొక్కారు. పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి నాయకులు అజయ్‌కుమార్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కావలి పట్టణంలో జెండాచెట్టు సెంటర్ దగ్గర నుంచి సుమారు మూడు కిలోమీటర్లపైన జనసైనికుల తోటి, వీరమహిళల తోటి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కావలి జనసేన పార్టీ నియోజకవర్గ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి, జనసేన పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అర్హమ్ యూసుఫ్ ఖాన్, అజయ్ కుమార్‌లు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఆత్మకూరు నియజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుంకర.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, తెలంగాణ నాయకులు సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జనసేన నాయకులు, జన సైనికులు వీర మహిళలు, కావలి పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొని జనసేన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



జనసేన కార్యాలయం ప్రారంభిస్తున్న నాయకులు




బహుమతులు పొందిన శేషు స్కూల్ విద్యార్థులు

## 'శేషు' విద్యార్థులకు 12 బహుమతులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

నగరంలోని కస్తూరిదేవి విద్యాలయంలో జరిగిన సింహపురి బాలోత్సవంలో బుజబుజ నెల్లూరుకు చెందిన శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఏకంగా 12 బహుమతులను గెలుచుకున్నారు. ఈ బాలోత్సవంలో శేషు స్కూల్ చిన్నారులు చరిత్రను తిరగరాశారు. ఈ మేరకు విద్యార్థులను స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా వైద్యశాలలో నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందితో నూతనకమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాని బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సమస్యలు పరిష్కారం అవ్వాలంటే సంఘంగా ఏర్పడి తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.శివప్రసాద్, కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు జి లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నాగయ్య, కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, ఉపాధ్యక్షులు డేవిడ్‌రాజు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసులు, భవాని కమిటీ సభ్యులుగా ప్రసాద్, సాదిక్, చంద్ర, ఉమామహేశ్వరి, పుష్పమ్మ కుమారి, జ్యోతి, అంకమ్మ, గంగాధర్ జయమ్మ, వెంకటలక్ష్మి, సుకన్య, గౌరవ అధ్యక్షులుగా పటాన్, జిలాని భాషాను ఎన్నుకున్నారు.



జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఎన్నికైన నూతన కమిటీ



విపిఆర్‌ను సత్కరిస్తున్న రైతులు

## విపిఆర్‌కు రైతుల ధన్యవాదాలు

**ప్రజాశక్తి-నెల్లూరు**

రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొమ్మరపూడి గ్రామానికి చెందిన పలువురు పేదరైతులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. జగనన్న కాలనీకి సంబంధించి భూసేకరణ పరిహారం బకాయిలపై పలువురు రైతులు గతంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కొందరు రైతులకు పరిహారం వచ్చిందని, మరో 62మంది రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పేద రైతులకు పరిహారం అందేలా చూస్తానని హామీనిచ్చారు. ఇచ్చినమాట మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఆయన 62మంది రైతుల భూములకు సంబంధించి రూ.7.70 కోట్లు వారివారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యపై స్పందించి పరిష్కరించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం తన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తమను ఆదుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు.



## వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణ టిడిపి కార్యాలయంలో ఆదివారం పలు గ్రామాల, ప్రాంతాలకు చెందిన వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. రాజువారి చింతలపాలెం గ్రామానికి చెందిన పేముల మాల్యాద్రి ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం గ్రామం నుండి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని, కష్టనష్టాల్లో తోడుగా ఉంటానని వారికి హామీనిచ్చారు. మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తన ఇంటి తలుపు తడితే వెనువెంటనే స్పందిస్తానన్నారు.

**చెంచుగాని పాలెం వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు**

నాసిన జాలారావు, పోసిన శ్రీనివాసులు, జ్యోతి బాబురావు, జ్యోతి వేణుఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం చెంచుగాని పాలెం గ్రామం నుండి పెద్దసంఖ్యలో యువకులు వైసిపి పార్టీని వీడి, టిడిపి పార్టీలో చేరారు. కావలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, టిడిపి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు.

## కావ్య క్రిష్ణారెడ్డికి టిఎన్ఎస్ఎఫ్ సత్కారం

**ప్రజాశక్తి-కావలి**

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కిషోర్, జిల్లా కార్యదర్శి కె.మనోజ్ కుమార్, కావలి పట్టణ నాయకుడు సాయితేజ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డిని గజమాలతో సత్కరించారు. టిడిపి అధికారంలోకి తీసుకు రావడానికి, కావలి ఎంఎల్ఎగా క్రిష్ణారెడ్డిని గెలిపించడానికి, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు క్రిష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# 'జూపూడి' వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి-బిట్రగుంట

విదేశీ విద్యకు జగన్‌పేరు పెట్టడం తప్పులేదని జూపూడి ప్రభాకర్ అనడం అవకాశవాదమే అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విమర్శించారు. ఆదివారం బోగోలులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ పీడిత ప్రజల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు అవసరం లేదని, వైఎస్ జగన్ పేరు పెడితే ప్రపంచమంతా తెలుస్తుందని అవకాశవాద రాజకీయాలు, ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ వద్ద రాజకీయాలు చేయడం జూపూడికి కొత్తేమి కాదన్నారు. ప్రతిసారి అంబేద్కర్‌ను అవమానించి మాట్లాడటం, మాలమహానాడు అధ్యక్షుడు అని పేరు పెట్టుకోవడం, ఏ ఎండకు ఆ గొడుగు ఎత్తడం ఎవరు పాలనలో ఉంటే వారి పాలనలో నాలుగు డబ్బులు సంపాదించుకోవడం జూపూడి ప్రభాకర్ నైజం అని విమర్శించారు. ఎపిలో వెనుకబడిన వర్గాల వారు అవకాశవాద రాజకీయాలను వివిధ సంఘాల వారు ఖండించాలని, అంబేద్కర్ పేరు పెట్టాల్సిన అవసరం లేదని, తనకు డబ్బులు వస్తే చాలని జగనన్న పేరు విదేశాలలో తెలిస్తే చాలు అని ఇలాంటి వాళ్లను బహుజన సమాజం బహిష్కరించాలన్నారు. గతంలో కూడా సిఎం నమస్కారమని ఇన్నోవా కార్లపై రాయలేదని చంద్రబాబునాయుడును పొగిడి ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ అయ్యాడని తెలిపారు. వందల కోట్ల రూపాయిల కుంభకోణం చేసి దళితులకు ఉపకరణాలు ఇచ్చామని కుంభకోణాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి అవకాశవాదులను దళితులు, గిరిజనులందరూ కూడా బహిష్కరించాలని తెలిపారు. 623 హత్యలు, అత్యాచారాలు, దళితుల భూ ఆక్రమణలు జరిగితే ఒక్కరోజు కూడా మాట్లాడని ఆయన అంబేద్కర్ పేరు తీసేసిన పర్యావేదనడాన్ని ఖండించాలన్నారు. కార్యక్రమంలో దుగ్గిరాల తిరువళ్ళూరు, సాదు ప్రసాద్, ఆత్మకూరి తేజ, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న దళిత సంఘాల నాయకులు

## రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..

- ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్

తాను గతంలో అల్లూరు, సర్వేపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులుగా పనిచేసిన సమయంలో ఆయా ప్రాంతాలను అత్యధికంగా అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని అందుకు పదింతల ఎక్కువగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందిన నియోజకవర్గాల జాబితాలో నంబర్ వన్ గా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తాను రూరల్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన కేవలం 10 నెలల్లోనే రూ.150 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21, 22 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రూ.1000 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నెల్లూరు రూరల్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని ఆ దిశగా అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో నాయకులందరూ సమిష్టిగా ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా, రూరల్ నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో 21, 22 డివిజన్ల కార్పొరేటర్లు మొయిళ్ల గౌరీ, మూలే విజయభాస్కర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైసిపి అధ్యక్షులు ససపరెడ్డి పెంచలరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వేల్పుల రజిని, రెండు డివిజన్ల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ మణికంఠ నగర్‌లోని శ్రీ విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య అయ్యప్ప స్థల ఆవరణలో ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించారు. శైవాగమ పండితులు వెంకటసుబ్బయ్య శర్మ బృందం విఘ్నేశ్వరపూజ, మండపారాధన, వాస్తు పూజ అనంతరం శంకు అభిషేకాలు నెరవేయించి పుష్కరకాలంలో శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య శివ అమ్మవార్ల హోమ కార్యక్రమం వేద పండితులు నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చు అమర ట్రస్ట్‌సభ్యులు డాక్టర్ ఆనంద సాగర్, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వైసిపి సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య పాల్గొన్నారు.

## 20న పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు : భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్ల సంక్షేమ భవనంలో 20వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ఈ సర్వసభ్య సమావేశానికి ఆ సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం హాజరు కానున్నట్లు తెలిపారు. సర్వసభ్య సమావేశం అనంతరం నగరంలోని ప్రముఖ వైద్యశాలకు చెందిన డాక్టర్ల బృందం పాల్గొని పెన్షనర్లకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ వైద్యశిబిరంలో కార్డియాలజిస్టు డాక్టర్ కె.నాగేంద్రప్రసాద్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్లు పి.హరికృష్ణ, ఆర్థోపెడిషియన్ డాక్టర్లు గిరి మహేష్, పలువురు వైద్యనిపుణులు పాల్గొని వైద్య సేవలందిస్తారన్నారు.

## 23న చెన్నైలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు : వ్యవసాయం, ఆహార ఉత్పత్తులు, తోలు, ఆభరణాల వ్యాపారం చేసే వారికి మార్కెటింగ్ యాక్సెస్ నిబంధనలు, తమ వ్యాపారం అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన విషయాలను తెలియజేసేందుకు 'గ్లోబల్ బిజినెస్' పేరుతో ఈ నెల 23వ తేదిన జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ జాతీయ సదస్సు ఆంధ్రా చాంబర్ ఆఫ్ కామర్స్, చెన్నైవారి ఆధ్వర్యంలో చెన్నయ్ నగరంలోని గిండి ఏరియాలోని హోటల్ రమడా ప్లాజాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9848077227 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. సమావేశంలో చాంబర్ వైస్ చైర్మన్ ఎ.వి క్రిష్ణమోహన్, ఎన్.రమేష్, ఎన్.బలరామయ్యనాయుడు పాల్గొన్నారు.

# జనసేన నాయకులకు తోడుంటాం..



కలిగిరిలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయగిరి నియోజకవర్గంలో జనసేన నాయకులు ఎల్లవేళలా తోడుంటామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి నీలం ఓబయ్యనాయుడు హామీనిచ్చారు. కలిగిరి పంచాయతీలోని నీలం ఓబయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి అజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ 2024లో జనసేన - టిడిపి ఐక్యంతో ఉదయ నియోజవర్గంలోని టిడిపి నాయకులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోసూరి సురేష్, ఈర్నాల కృష్ణ వంశీ, కొండపల్లి ప్రసాద్, నాయకులు కార్యకర్తలున్నారు.

జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-సంగంలో జనసేన నాయకులు ఆదివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ మీడియా నాయకులు అజయ్ కుమార్, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ముందుగా పెన్నా బ్యారేజీ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ మహిళా నాయకురాలు మంజుల నాయుడు, విజయకృష్ణా రెడ్డి, జనసేన నాయకులు దాడి భానుకిరణ్, ఆనందరావు, రాకేష్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట

59వ ఎఐజిసి ఫౌండేషన్ స్థాపించిన రోజు సందర్భంగా ఎఐజిసి బిట్రగుంట బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ సంగ్ బిట్రగుంట బ్రాంచ్, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ వారి సహకారంతో ఆదివారం బిట్రగుంట రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారంపై రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అన్ని శాఖల వారు, గ్రామస్తులు రక్తాన్ని కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు రైల్వే డాక్టర్ ఐ వి రమణారావు, గూడూరు రైల్వే డాక్టర్ ఎస్ ఎస్ కుమారులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాజశేఖర్, ఎం.వి.భాస్కర్, యు.కిరణ్, సాయి, సూరి, పెళ్లి రాజేష్, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, రైల్వే సాంగ్ సభ్యులు జీవన్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న సభ్యులు

## టిడిపి నాయకులను కలిసిన పలు సంఘాల ప్రతినిధులు

ప్రజాశక్తి-నెల్లూరు

బిసి కుల సంఘాల నాయకులు, ఉద్యోగ, యువజన సంఘాల ప్రతినిధులు మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ను కలిసిన రానున్న ఎన్నికల్లో బిసిలకు ఎన్ని సీట్లు కేటాయిస్తున్నారో స్పష్టం చేయాలని కోరారు. ఆదివారం బిసి కుల, ఉద్యోగ, యువజన సంఘాల ప్రతినిధులకు సారథ్యం వహిస్తున్న ఒట్టూరు సంతోష్ రాజు మాట్లాడుతూ బి.సి.ల శ్రేయస్సు కోసమే పుట్టిన టిడిపి బిసికు పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనేకమంది బలమైన బిసి నాయకులు టికెట్లు ఆశిస్తున్నప్పటికీ వచ్చే అవకాశం కనిపించడం లేదనే ఆందోళన మాలో నెలకొన్నదన్నారు. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, నరసరావుపేట జిల్లాల నుంచి ఒక్క అనగాని సత్యప్రసాద్ కు మాత్రమే అవకాశం దక్కేలా కనిపిస్తోందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో బీసీలకు అవకాశం కల్పించేలా ఒత్తిడి తేవాలని ఇటీవల నెల్లూరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించగా వైసీపీ తరఫున ఎక్కువ సీట్లు బీసీలకు కేటాయిస్తున్నామని ఆ సమావేశంలోనే ఎంపి బీద మస్తాన్ రావు స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు. అదే సమావేశంలో టిడిపి ప్రతినిధులు చేసిన హామీలను నాయకుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ హామీలను అనుసరించి రానున్న ఎన్నికల్లో వైసిపి కంటే రెండు సీట్లు బిసిలకు కేటాయించాలన్నారు.

## అసత్య ప్రచారాలపై డిఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-కావలి

కరపత్రాలు ముద్రించి, తనపై అసత్య రుజువులేని ప్రచారాలు చేస్తున్నారని, తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిఎస్‌పికి కావలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఫిర్యాదు చేశారు. వెంటనే డిఎస్‌పి పట్టణ సిఐని పిలిచి డీటెయిల్స్ ఇచ్చి, వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా సుధాకర్‌ను నెల్లూరులో సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో కూడా ఫిర్యాదు చేసి, స్పందనలో ఎస్‌పికి కూడా రిపోర్ట్ చేయాలని కోరారు. పార్టీ ఆఫీస్ ఘనంగా ఓపెన్ చేస్తుంటే ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, తన సొంత డబ్బుతో ప్రతి కార్యక్రమాన్ని చేస్తున్నానని, ఎవరెవరినో అడుక్కొని కార్యక్రమాలు చేయడం లేదన్నారు. తన సొంత డబ్బుతో తన స్థలం అమ్మి పార్టీ కోసం ఖర్చు పెడుతున్నానని తెలిపారు.



డిఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న అళహరి సుధాకర్